# India delivers three tons of medical assistance to Afghanistan

January 29, 2022

# ఆఫ్ఘనిస్థాన్‌కు మూడు టన్నుల వైద్య సహాయాన్ని అందించిన భారత్

జనవరి 29, 2022

1. ఆఫ్ఘనిస్థాన్‌కు ప్రస్తుతం కొనసాగిస్తున్న తన మానవతా సహాయంలో భాగంగా, భారత్ 3 టన్నుల అత్యవసర ప్రాణాధార ఔషధాలతో కూడిన నాలుగో విడత వైద్య సహాయాన్ని అందించింది. వీటిని కాబూల్ లోని ఇందిరా గాంధీ ఆసుపత్రికి అప్పగించింది.

2. ఆఫ్ఘనిస్థాన్ ప్రజలతో తన ప్రత్యేక సంబంధాలను కొనసాగించేందుకు అలాగే మానవతా సహాయాన్ని అందించేందుకు భారత్ కట్టుబడి ఉంది. ఈ ప్రయత్నంలో, భారత్ ఇప్పటికే 5,00,00 డోసుల కోవిడ్ వ్యాక్సిన్ అలాగే అత్యవసర ప్రాణాధార ఔషధాలతో కూడిన మూడు విడతల వైద్య సహాయాన్ని ఆఫ్ఘనిస్థాన్‌కు అందించింది. వీటిని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) మరియు కాబూల్‌లోని ఇందిరా గాంధీ పిల్లల ఆసుపత్రికి అప్పగించింది.

3. రానున్న వారాల్లో, ఔషధాలు మరియు ఆహారధాన్యాలతో కూడిన మరిన్ని విడతల మానవతా సహాయాన్ని ఆఫ్ఘనిస్థాన్ ప్రజలకు భారత్ అందించనుంది.

**న్యూఢిల్లీ**
**జనవరి 29, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.